# కళ్ళెం పట్టుకున్న మనిషి

"శ్రీపతి"

వేకువజాము
చీకటి దట్టంగా
చీకటిలో మరీ చీకటిగా పూరిళ్లపల్లె
మనసులోని అరల్లా సన్నని వీధులు
ఇసికనేల
రెండుమైళ్లదూరంలో సముద్రపుహోరు
సన్నని వీధుల మధ్య మధ్య పొదుల్లా పందిళ్లూ
తులసికోటలూ రచ్చబండలూ
పూరకేపడున్న బళ్లు
ఎక్కడో కోడికూత
మరెక్కడో కవ్వంమోత
తడీ బరువూలేని చీకటి వర్షం కుండపోతగా.
రామం పోతున్నాడు రోజూమల్లే
ఒకరిద్దరు చూసారు
అలవాటుగా నిట్టూర్చారు

భార్య చనిపోయి ఆర్నెల లయింది
ఆ చనిపోయిన దినంనుంచీ నిత్యం
ఆమె దహనక్రియలు జరిపిన ఆ చోటుకివెళ్లి
**పిచ్చివాడిలా ఆచోట కూచుంటాడు**
అది వాళ్లతోటలోనే

**రాతిగుండె కరిగిన** మంచు కన్నీళ్ల **హేమంతం**
పూరుస్మృతిలాగ దూరంగా ఉండి పోయింది
దేవతలువిహరించే ఉద్యానవనంలాంటి **కొబ్బరితోటల్లో రామం**

కన్నీటి చారలాంటి దారిలో నడక
ఇంకా విడని మూగిపూల **ఉదయం**
కాళ్లకింద ఇసికమంచు
చలిగాలుల జల్లులు
మూలుగుతోన్న ఇసికని కుమ్ముతో **రామం అడుగులు**
**ఆకాశాన్ని** కప్పేసిన **తోటలు**
**రంగుల** నందుకోలేని వెలుగు
**ఆశలు కాలిపోయిన చుక్కల చూపులు**

ఇల్లాంటి మంచుపూలు పూసిన హేమంతంలోనే
మనం తొలిసారి ఈ పల్లెటూరికి కనపడ్డప్పుడు
నువ్వు హిందూస్త్రీలా కుంకుమ పెట్టుకుని
మల్లెరంగు సంపంగి వన్నె అంచు చీరకట్టుకుని
కొత్తకాంతులు విత్తులు చల్లటానికి కనిపించినప్పుడు
మనిద్దరిని చూట్టానికి చేతిలోని పనులు మాని
ఆడా మగా వీధుల్లో ఆనందంతో, ఈర్ష్యతో
రతీ మన్మధులను చూట్టానికి నిలపడ్డప్పుడు
కళారాధకులను చూసి ఖజురహో శిల్పాలు
తన్మయతతో వచ్చేతరాలమీద పరిమళాలుచల్లినట్టుగా
నిన్నారసుకుంటూ నడుస్తున్న నాకు దైవత్వం
అబ్బినట్టుండేది.

**నడుస్తూ** రామం
చెట్లకన్నీట తడుస్తున్నాడు
గుండెల్లో మృత్యుశ్వాసనిశ్వాసల ఘోష
**చలి.**

చీకటి కౌగిట్లో రాత్రి
'చుక్కల్లా మెరుస్తున్నాయి నీ కళ్లు'
'మీ కళ్ల**కాంతిలో** నా ఆనందం కురుస్తోంది'

మనం అలిసిన జట్కాబండి దిగి ఇంటిముందు
**మంచున్నప్పుడు**
ఎనభైయ్యేళ్ల జీవితాన్నిమోసి అలసిన చూపులతో
తాతయ్యచూసి
నేను చేసిన ఆగడపుపనికి కినిసి నీలో తన మనుమడి
సౌభాగ్యం చూసి
సంఘం మతం పేరిట అరుస్తుందని తెలిసికూడా
స్వార్ధపరుడయ్యాడు
అమ్మా అని నిన్ను పిలిచి నిమిరి సుఖంగా వెయ్యేళ్లు
జీవించమన్నాడు

**చ**ల్లని వాసనలు గుండెను తాకుతోన్నాయి.
చీకటి ఐరుకుతనం పోయింది
**క**ళ్లు తెరచి చూస్తున్నాయి పరిహద్దులు

మనిషి నిద్రలో రుచిగొన్న విశాల విశ్వం
మేలుకుంటున్న చూపులతో రంగుల తోరణాలు
రామం ఒక్కడూ ఆ తోటల్లో నడుస్తూ—

'నిన్ను నుశీ అంటాను'
'మీ ఇష్టం'
'నిన్ను పారూ అంటాను'
' ఊఁ'
'కోటిపేర్లతో పిలుస్తూ
ముత్యపుచిప్పలో చినుకులు పడ్డట్టు—

ఆకుపచ్చని రంగుని ఆకాశంమీద పులిమేసిన తోటలు
అక్కడక్కడ—అక్కడక్కడ—అక్కడక్కడ—ఆలమందలు
గొర్రెలమందలు—మేకల మందలు—అక్కడ కుక్కలు
పక్కలు గొర్రెలను ఎత్తుకు పోకుండా కాపలా కుక్కలు
మనిషిని అవిశ్వాసపు జీవిగా గొంతెత్తి అరిచే కుక్కలు

'నేను నే ను నే .'
'ఆమాట అనొద్దు ఫాతిమా'
'ఇం క బ్ర .త క'
'అనొద్దు అనొద్దు అ . నొ .ద్దూ'
కన్నీళ్లు ఆమె మీద
కన్నీళ్లు కూడా లేని ఆమె కళ్లు
ప్రమిదలో నూనె ఇంకిపోయినా వెలుగుతున్న దీపాలు.

ముల్లు గుచ్చుకుంది పాదానికి
శరీరంలోని పంచేంద్రియాల బంధంలో
ఒక సున్నితమైన ముడి వీడిపోయిన నొప్పి
నొప్పి గుండెల్లో గుచ్చుకుంది
ముల్లు పాదంవించి లాగి
ప్రకృతి మనిషిని శిక్షించగల శక్తికి కంపించి
జీవుల్లో మనిషి పరమ అల్పుడని విలపించి
లోకంమీద నిరాశ నిప్పులు కురిపించి
తన వ్యక్తిత్వపు సౌందర్యంమీద గోరీకట్టి
నడుస్తున్నాడు నాగలి చాళ్ళమీద నలిగిన
చీమ నడక వంపుల దారిలో రామం.

'ఎందుకేడుస్తున్నావ్?'
'నే ను బ్ర త క'
'అనొద్దు అనొద్దు ఆమాటనొద్దు'
కన్నీట తడిసిన పెదాలు

ఇప్పుడు నేను నువ్వులేని కాలాన్ని బానిసలాగ మోసుకుంటూ
నీ జ్ఞాపకాల నిప్పులమీద కదలకుండా ఒక్కణ్ణా నిలబడి
గతానుభవాల కొరడా విసుర్లు చళ్లు చళ్లున మనసుకుతగిల్తుంటే
ఎవర్నెవర్నో ద్వేషించుకుంటూ ఏమిటేమిటో తిట్టుకుంటూనేను.

నువ్వు పెట్టిన అన్నం తింటున్న తాతయ్యనుచూస్తే
నాకు ప్రపంచాన్ని మొక్కాలన్నంత ఆనందం
జామిచెట్టుమీది చిలకలు అన్నాడు తాతయ్య
ఇద్దరం ఒకేపళ్ళెంలో తింటున్న దృశ్యం చూసి.

మృత్యువు విరుపులాగ బుస్ మన్న ధ్వని
పడగెత్తి ఎదురునిల్చి పాము
కటువుగా నిల్చొన్న పాము
పాముల నరసయ్యగారూ

ప్రార్థన . భక్తి . నిస్పృహాయత
కంపన .... పిరికితనం భయం ..
రామం అంజలి ఘటించాడు
పడగమీద వాలికింది పిసరంత కొత్తకాంతి
శాంతించింది కత్తెత్తిన హిమనగం
తిరిగిపోయింది దయతలచిన స్వామాట్టులాగ.
పాము.

కాటేసింది కాదే!
ఫాతిమా దగ్గరికి పోయేవాడిని!

కాలం కొత్త చీరలో
గానమాధురీఝరిలో పిట్టలు.

ఇంత చిన్నపాము
భయం భయం
భగవంతుడు భగవంతుడు
భుజంగ భూషణుడు

సృష్టిని తలకిందు చెయ్యగల మనిషివి
పాము బుసకొట్టి—
ముల్లు గాయపరచి—
మనిషీ నువు అల్పుడవు
గర్వించకు
పాము విషం మృత్యువు
మనిషీ
నొప్పి భరించలేని పురుగువి నువ్వు

అబ్బా!

భయం
వణుకు
పాము

పాము
పాము
కళ్లెదుట
రామం నడుస్తున్నాడు తనదారిలో—తట్టుకుని—
కొండ చిలువ అతడి మనసుని చుట్టుకుంది.
మనిషీ నువ్వు మురికివి
అమీబా ఏకకణ జీవివి.

ఔనౌను
ఔనౌనౌను
ఔను పాము
కాలానికి కోరలు
ముళ్ళకోరల్లో విషం.

'ఆయనకి నేనే దిక్కు అక్కడికి పోదాం'
'మరి మీ ఉద్యోగమో?'
'వొద్దు. తోటలున్నాయి వ్యవసాయం చేసుకోవచ్చు'
'తాతగారేమనరా?'
అనరని తలూపితే
'తురకది అనరూ?'
'అనరు'
'మరి ఆ పల్లెటూరు జనం అనరూ?'
'అలా జడిసి ఎంతకాలం?'

అక్కడికి చేరిపోయాడు
అది స్వర్గం
మట్టిలో కలిసిపోయిన ఫాతిమా
అక్కడే అక్కడే

మట్టిలా కనబడుతోన్న ఫాతిమా
అక్కడే అక్కడే—
చీకటి కమ్మేసింది వెలుతురు సోయగాన్ని
అక్కడే అక్కడే
ఆరుమాసాలు కాలం కురిసిన కన్నీరు
అక్కడే అక్కడే
అక్కడి ఆ బూడిద
మిగల్లేదు మిగల్లేదు
ఆనాటి ఆ జ్వాలా నృత్యం
మిగల్లేదు మిగల్లేదు

తామరాకుమీది నీటిబొట్టులా ప్రకృతి
అక్కడున్న గాలిని కావలించుకుని
రామం
అక్కడున్న మట్టిని ముద్దిడుకుని
రామం
ఏడుపు
ఉన్న ఒక్క వరాన్ని దొంగిలించి శపించావా ప్రభూ?
ఆదినే తల్లి కర్ణుని శపించింది
కన్నీటి నైవేద్యం ప్రియురాలికి
రోజూలాగే ఆరు నెలలన్నించి

పక్కనే ఆలమంద
ఇంకా చలి
ఇంకా నిద్ర
ఆలమంద
తోకలతో దోమలని తోలుకొంటో ఆవులు

తల్లికి దూరంగా రాటకి దూడ
ఏడుస్తో
దూడ అంబా అంబా
ఆవు అంబా అంబా
ఆకలితో
రాట చుట్టూ పెనుగులాడుతో దూడ

నా సర్వస్వం నువ్వు
నా కళ్లరుచులు నీ దేహంలో
ఆకాశపు ఔన్నత్యం నీ కళ్లల్లో.
నీ కురుల్లో కొత్త పరిమళాలు
జీవితమ్మీది ఆశ నీ కెమ్మోవిలో
కృష్ణవేణుగానం నీ ప్రత్యక్షం
నా పంచ ప్రాణాలు నువ్వు

ఎందుకు పుట్టుక
ఇంకో జన్మం
ఎందుకు పుట్టుక

తల్లి చనిపోయిందని—తండ్రి
లేరు లేరు
త్యాగమూర్తులకు ఈ పిరికి ఎలా జన్మించాడు?
భక్తుడూ భగవంతుడూ లాగ అమ్మా నాన్నా
అమ్మని సముద్రుడు దొంగిలించాడు
గ్రహణం రోజున
సోమకుడికోసం వెతుకుతున్నాడు నాన్న
సముద్రాన్ని మత్స్యావతారమెత్తి
అమ్మ అరుస్తోనేవుంది.

నాన్న పిలుస్తూనే వున్నాడు
వీరధి హెూరు వినిపిస్తూనేవుంది.

ముకుళిత హస్తాలతో తన ప్రేయసిముందు రామం
మట్టిలో కలిసిన
తన హృదయేశ్వరిని దోసిట్లో పట్టుకుని రామం

గీతాంజలి వినిపించాలనుకున్నాను
నన్ను పిలచిన సరిగమస్వరాళి వినిపించాలనుకున్నాను.
అందాలు చూపిన అనంతాలు చూపాలనుకున్నాను
కాని—

**2**

'బాబూ'
పాపన్న పిలిచాడు
పదేళ్లవాడు
పశులకాపరి
చేతిలో తన ఎత్తు కర్ర
ఆ కర్ర అతడి ఆయుధం
ఆ కర్ర అతడి వాహనం
వల్లగా రూపు
తలుపు చెక్కలాగ బలంగా
పశుల కాపరి పాపన్న
ఆవులను మేతకి తోలాలి
వేళయింది
వచ్చాడు పుట్టిలో పాలముంత పట్టుకుని
దూడని పాల కిడవాలి
పాలు తియ్యాలి

రామం లేచి
ఆవు దగ్గరికి
పాలు పితికేందుకు
ఆవు కొత్తగా యీనింది
ఆవు దగ్గర రామం
ఆవు కొమ్ములు విసిరింది
కాలం శూలం గుచ్చుకుంది.

అబ్బా!
అని నొప్పితో, బాధతో
'అయ్యయ్యో' అని బాధపడుతూ పాపన్న

GRAMS PHONE 782

శ్రీ కనకదుర్గా ఐరన్ & హార్డువేర్ స్టోర్సు
బీసెంటు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.

Stockists for
GOODLASS **NEROLAC** PAINTS (PVT) LTD, BOMBAY.

: మావద్ద :
* నెరోలాక్ సింథటిక్ ఎనామిల్ పెయింట్సు
* బాడి బిల్డింగ్ బోల్ట్సు & నట్సు
* నెరోలాక్ ప్లాస్టిక్ ఎమల్షన్ పెయింట్సు
* బిల్డింగ్ హార్డువేర్ ఫిట్టింగ్స్
* సోల్జర్ బ్రాండ్ డిస్టెంపర్సు
* ప్లైయి ఉడ్, హార్డుబోర్డ్సు
* గుడ్‌లాస్ వైట్ జింక్ స్టిప్స్
* కార్పెంటరీ టూల్స్
* B S F, S A E బోల్ట్సు అండ్ నట్సు వగైరా
సరుకులు సరసమైన ధరలకు లభించును

నొప్పి ..
వడుంమీద పొడిచింది ఆవు
బాధ నొప్పి

వణుకు వణుకు
తూలిపోయాడు లేవాడు.

పాము పాము
ముళ్ళు ముళ్ళు
పాము పడగ
ఆవు కొమ్ములు
కొమ్ములు ముళ్ళు
బాధ బాధ
మనిషీ హీనుడివి
ఔనౌను

'హుష్'
పాపన్న గొంతు కొరడా.
ఆవు జడిసింది
వెనక్కి తప్పుకుంది
శాసించగల శక్తి పాపన్నకుంది.
పదేళ్ల పాపన్న

'పితకండి బాబూ నే నిక్కడుంతాను'
పాపన్న ఆజ్ఞ
పాపన్న అభయం
వణుకుతూ కూచుని
భయంతో పాలు పితుకుతూ
పాలముంతలో తెల్లని పాలధారలు
చుంయ్ చుంయ్ ధ్వని

'తెల్లదానిమ్మ గింజల్లా నీ పలువరస'
'ఈ ప్రపంచంలో ఇంకో అందం కనబడదా మీకు?'
తలదించుకుంది పొగడ్తల బరువుతో
అందుకె భక్తుడంటే భగవంతుడికి ప్రేమ.

జుంయ్ జుంయ్
ముంతలో పాలు
పాలతో నిండుతో ముంత
పాలు పితుకుతో రామం
గుక్కెడుపాలు తాగిన దూడ దూరంగా రాటకి
కను సన్నల్లో ఆవునివుంచి నిలబడ్డ పాపన్న
ఆవుపాలు చేపేసరికి దూడని లాగేసేడు దూరానికి
గుక్కెడు పాలు తాగేసరికి నన్ను లాగేసేవు దూరం
మూగి మనసు మూలుగు
ఆమె అన్నయ్యలు ఒకరు లక్నోలో. ఒకరు విదేశాంగ
మంత్రిత్వశాఖలో చిన్నవాడు ఐ.ఎ.ఎస్. పరీక్షకోసం.
ఆమె తల్లి సంస్కారవతి నాకు గర్వంగావుంది—
,మతాంతర్వివాహం చేసుకుంటున్నందుకు. అందరికీ
ఉత్తరాలు రాస్తున్నాను
'మీరు తప్పకుండారావాలి—మీ—

ఆవు తన్నేసింది చూసి చూసి
పాలముంత పడిపోయింది నేల
అనురాగం మట్టిపాలయింది.

హుంకరించాడు పాపన్న
క్రరతో ఒక పోటు పొడిచాడు ఎముకల్లో
వాడిక్కోప మొచ్చింది
అన్ని పాలు వృధా అయ్యాయి
ఆ పాలు వాడి ఆకలిని తీర్చేవి
'ఆ పాలు బాబుగారి టీకీ పెరుక్కి సరిపోయేవి.
'ఆ పాలు తాతగారికి రాత్రిపూట అవసరం.

చేదు చేదు
బతుకుచేదు
కాంతిలేదు
చీకటిల్లు
పాము విషం
మనిషి పురుగు
మనిషీ పురుగువి
సిగ్గు నీ బతుకు
సిగ్గు నీ శక్తికి
చూడు చుక్కలు
కోటి లోకాలు
నువ్వు అణువ్వి
అవునా కాదా
కాదా అవునా?
వణుకు వణుకు
చీ చీ బతుకు
ఎడారులు కోటి కోటి
ఇసుక తుఫానులు
ఉత్తరధ్రువం
దక్షిణధ్రువం
మంచుటండ్రాలు

బతుకు ఆశలా వుంది
చలికాలపు ఎండ వెచ్చదనం
పిరికితనంతో వెత్తురు నీరయిపోయింది
రామం ఆ వెలుగు నీడల సందుల్లో కూలబడ్డాడు.

ప్రళయం వస్తే
అగ్నిపర్వతం బ్రద్దలయితే
హిరోషిమా నాగసాకీల్లాగ లోకం కాలిపోతే
పది లక్షల ఏళ్ళ క్రితంలేని యీ మనిషి మృగం
చలి చీమల చేత చిక్కిన వర్షం
క్రిస్టియానిటీ ఇస్లామ్ బుద్ధిజం
హిందూ ఇజం
వాట్ దే ఎయిమెట్
డార్విన్ కధలేమిటి
ఫ్రాయిడ్ బోధనేమిటి
అసలు ఈ గాంధీ ఎవరు
కాని గాంధీ
డార్విన్
ఫ్రాయిడ్
లేరు లేరు
ఉండ రుండరు.

క్రీస్తు ఉండలేదు
బుద్ధుడుండలేదు
ఫాతిమా ఉండలేదు.
బ్రతుకుమాయ
జగం మాయ
శ్రీశంకరుడు
మాయ మాయ
పునరపి జననం
పునరపి మరణం
భజగోవిందం
అర్థం లేని చందం
సామాన్య శబ్దం
అర్థం అనర్థం
ప్రేయ కల్పితం

ఫాతిమాలేదు
చేపల్లా ఆడుకునే ఆమె కళ్ళులేవు
ఆమెగొంతు వీణలేదు
లేదు లేదు ప్రపంచం
కళ్లెం చెయ్యిజారింది

కాలం గుర్రం మయింది.
వర్షం స్రామ్మాట్టయింది.
ఆవు పొడిచింది తన్నింది
పాలు మట్టి పాలయ్యాయి
అరణ్యరోదన బ్రతుకు
లేరు లేరు అమ్మా నాన్నా.

లేదు లేదు
వెలుగులేదు
కాదు కాదు
బతుకు సుఖంకాదు

మోసగిస్తుంది చూపు
ఈ చూపు ఎక్కడిది
కాంతి కరుణించినది
కళ్ళు చదువుతున్న భాష
కళ్ళు మూసుకుంటే
రంగూ రుచీ వాసనాలేని వధువు ప్రకృతి.

తురకదాన్ని తెచ్చావ్రా
యీసడింపు
ఈర్ష్య
ఎద్దుమాంసం తింటావురా?
హేళన
హింస.

పాలు ఇసికలో ఇంకిపోయి ఏర్పడిన మచ్చ
పాలముంత అట్లాగే ఒరిగివుంది,
పాపన్న ఆవును తిట్టి కొట్టి
దూడని విడిచాడు
అన్నిపాలు పోయినందుకు వాడికి బాధగావుంది
బాబుగారిమీద కూడా కోపంగావుంది
జాగర్త మీన పట్టుకోవాలా లేదా అని.
దూడ పాలు తాగుతోంది
తన బిడ్డకోసం దాచుకున్న ఆవు స్వార్థం

పిరమిడ్లు కట్టేసారు నీమీద
ఆ పూల తోటనిండా గోరీలు
మరగలు కక్కుతో మృత్యువు
ఏముందని ఉండను ఇక్కడ
ఎవరికోసం తన పిరికి బతుకు

నీకు తెలుగు రాకుండావుంటే బావుండేది. లేక నేను కాకినాడ ఉద్యోగానికి రాకపోవలసింది. మీ నాన్నగారు మా ఆఫీసర్ కాకుండా

పోవల్సింది ఆయన నన్ను ఇంటికి తీసుకుపోయి కష్టపెట్టి పని చేయించకుండా ఉండాల్సింది నువ్వు నన్ను నాన్నగారు లేరని ఆ ఆదివారం చెప్పినప్పుడు ఉండండి కాఫీ తీసుకోండి అని ఆపక పోవాల్సింది మతాల గురించి కులాల గురించీ మన మధ్య సంభాషణలు రాకుండా ఉండాల్సింది ఆ సందర్భంలోనన్నా కనీసం మనిద్దరికి ఒకే అభిప్రాయం లేకుండా పోవాల్సింది రోజూ నీతో మాట్లాడ్డానికి నేను తాపత్రయపడకుండా ఆపుకోవాల్సింది మీ గురించేచూస్తున్నానని అనక పోవాల్సింది మీరు ఏమిటో మన చేతుల్లో లేని శక్తులు కూడదీసాయి ఇంత అమృతం కుడిపాయి ఆ రుచిలో ఆ వెలుగులో ఒక్కసారి చేదు యీ చీకటి

నా సర్వస్వం నిన్ను ధ్యానించింది.

'పల్లెటూళ్లు అందంగా ఉంటాయికదూ ? పొలాలగట్లు, సరస్సులు, చెట్లు, ప్రసాంతమైన ప్రకృతి, ఆలకాపర్ల పిల్లంగ్రోవి పాటలు'

తోటలు
చల్లని గాలులు
తీయని కలలు
స్మృతులు

'—'

'ఇంకో కొడుక్కూడా'

'అమ్మా అన్న పిలుపు మంత్రం కదూ ?'

'పిల్లలు వాళ్ల పరుగులు చిన్నారి బుల్లి చేతులు అమాయికమైన కళ్లు లోకాన్ని పూజించటానికి వచ్చిన భక్తులు విశ్వాన్ని ఆరాధించటానికి వచ్చిన ప్రేమికులు'

బిడ్డల ఈశ్వర ఛాయలను వెతికే కళ్లు
గుండెల్లో మూగి ప్రార్థన
అమ్మా, నాన్నా అన్న పిలుపు ప్రతిధ్వని
తీరని కోరిక

ఎండ వెచ్చగా
తోటలు ఆకుపచ్చగా
నేలమీద నాగేటి చాళ్లమీద వెలుగునీడల అద్దకం
పాపన్న పాట పాడుతున్నాడు హుషార్‌గా
ఈశ్వర అల్లా తేరే నామ్
సబ్‌కో సన్మతి దే భగవాన్
పాట మనసు పంచుతోంది
మంచి పెంచుతోంది

నువ్వు నేర్పిన పాటే వాడు పాడుతున్నాడు సాతివగా

టెలిగ్రామ్స్ CYCLES పోస్టు బాక్సు నెం 118 ఫోన్ నెం 642

మా అభిమానులకు, ఖాతాదారులకు మిత్రులకు

మా శుభాకాంక్షలు

శ్రీ రాధాకృష్ణ సైకిల్ షాప్

స్థాపితము: 1930

విజయవాడ-1.

హోల్ సేల్ అండ్ రిటైల్ సైకిల్స్, స్పేరు పార్టు డీలర్సు

'కాకినాడ వెళ్ళిరావాలి అమ్మనీ, నాన్నగారినీ చూడాలి. ఒకటే కలలు వారం దినాలనుంచి.'

'వెళ్దాంలే'
వెళ్ళనేలేకపోయావు

మీ అమ్మ తిట్టుతుంది

చిల్లంగిపెట్టి చంపించే సారని ఇంకా తిట్టుతోనే వుంటుంది మీ తమ్ముడు నీనిర్జీవ దేహాన్ని చూసి విలవిల్లాడి ఏడ్చాడు నేను తినేసాను నిన్ను

పాపన్న తన పనులు చేసుకుంటున్నాడు
పందిరిలో కట్టేడు దూడని
ఆవులని విప్పుతున్నాడు
పాపన్న ఆవులని మేతకి తోలుతున్నాడు
తోటలో అక్కడా అక్కడావున్న పచ్చిక అందుకుంటూ
నడుస్తున్నాయి ఆవులు

## 3

దబ్‌దబ్‌దబ్ — దబ్ దబ్
ఇసికమీద పాపన్న కర్రతో గట్టిగా కొట్టిన చప్పుడు
ఆవులు బెదిరాయి
రామం ఆ చప్పుడువేపు చూసాడు
పాపన్న తన ఆయుధంతో
కణ్వాశ్రమంలోని భరతుని లాగ

పదేళ్ళు నిండని పాపన్న
మనిషి జీవితం వ్యర్థం బూడిద అని
రామంని భయపెట్టిన పాముని
చిన్నకర్రతో
పదేళ్ళు నిండని పాపన్న
అబ్బో! మనిషి!
జేజేలు
పతాకాన్నందుకు ముందుకురుకుతోన్న విప్లవ విజేతలు!

పాపన్న కొత్తగా కనబడుతున్నాడు
డజనుమంది పిల్లలున్న తండ్రికి పదో బిడ్డడు
ఇంట్లో తిండిలేక కంబారి అయ్యాడు

ఆ వయసు పిల్లలని సేవకులుగా తీసుకోకూడదని లేబర్‌ఏక్టుందిట పదేళ్ళకుర్రవాడిని, బానిసనిచేసి, వాడికి విద్యాబుద్ధులకు అవకాశం లేకుండా చేయటం నేరం

మరి సంఘాన్ని లేవనెత్తాలనుకున్న
తనకీ ఫాతిమాకి ఇన్నాళ్ళూ

## 6

పాపన్న సంగతి పట్టలేదెందుకో
ఎప్పుడూ వర్ణభేదాలు
మత భేదాలు లేకుండా చేసే పథకాలమీదికే
మనసు మళ్ళింది
కాని పాపన్నని అర్థ బానిసనిచేసి—

పాపన్నకి పాత నిక్కరు తలకి తువ్వాలూ తప్పించి నిండాగుడ్డల్లేవు. జుట్టుకి నూనె వుండదు పాదాలకి ఏమీవుండవు మూడుపూటలు తిండి ముప్పయి రూపాయిల జీతం సాలుకి ఆవులు మేపుకురావాలి పగలంతా రోజుకు పన్నెండు గంటలు పని చేయాలి వాడు

కురుక్షేత్రంలో
ప్రథమ దివసం
అస్త్ర సన్యాసం చేసిన అర్జునుడు
పిరికి పిరికి రామం
విరాట్ రూపం చూపిన శ్రీకృష్ణుడు
పదేళ్ళ పాపన్న
గీత బోధ

యదార్థంగా ఈ యాత్మ దేనిని చంపుటలేదు దేనిచేతనూ చంపబడుటలేదు

చంపేదీ చంపబడేదీ నువ్వుకాదు
ఎవరు ఎవరు
ఎందుకెందుకు
చెప్పు చెప్పు?

పాము తాడయింది
పాపన్న ఆ తాడుని వేలాడ దీసాడు కర్రమీద
లేచి నుంచున్నాడు రామం
లేచి
వెలుతో రామం
పాపన్నా అని పిలుపు
పాతికేళ్ళ వాడొకడు
పదేళ్ళ రెండోవాడు
'పాపన్నా' రామం పిలుపు
ఎత్తుకున్నాడు పాపన్నని
ముద్దాడాడు బ్రతుకుని ప్రేమించి
వింతగావుంది పాపన్నకి

నాన్నా అంటావా?
అమ్మా అని ఫాతిమాని పిలుస్తావా

మా అమ్మ చాల మంచిది మా నాన్న చాల మంచివారు
అనుకుంటావా
ఆత్మలో మూగిగా కోరికలు

'నిన్ను పెంచుకుంటా' అన్నాడు రామం
'దించండి మొదాలు (ఆవులు) ఎలిపోతున్నాయి'
'పద నేనూ వస్తా'

ఇప్పుడే వినిపించిన ఆ గొంతెవరిది?
తనదికాదు
ఈ హృదయం ఎవరిది
తనదికాదు
ఈ సుధారసం ఎవరు చిందారు?
కోట్ల కోట్ల పేర్ల తన ఆత్మ
మనసుతో
మా అమ్మా, మా నాన్నా చనిపోయారని
చెప్పుకుంటావా?
మా చరిత్రను లోకానికి మిగులుస్తావా?

రామం కి ఫాతిమా మిగిలినట్టయింది.
తమ చరిత్ర ప్రపంచానికి మిగిలినట్టయింది.
పెలయేటి నాడి కదిలినట్టయింది
పిరికితనం పాముని ఆశడేగ తన్నుకుపోయినట్టయింది.

ఇద్దరూ—
పదేళ్లవాడూ, పాతికేళ్లవాడూ—
ఆవులవెంట
ఆవుల నడకలో రేగుతున్న దుమ్ములో
నడుస్తున్నారు.

---


ఉగాది శుభాకాంక్షలు

## మనోవికాసానికి మేలి సోపానాలీ విజ్ఞాన చంద్రికలు

మా నూతన ప్రచురణలు

| నవలలు, నాటికలు : | | రు పై |
|---|---|---|
| వైకుంఠంలో కల్లోలం (గొల్లపూడి నారాయణ) | సాదాప్రతి | 3-00 |
| | మేలుప్రతి | 4-00 |
| ఎదురుదెబ్బ తెన్ని తగిలినా | ఎ జె క్రానిన్ | 2-50 |
| | మేలుప్రతి | 3-50 |
| రాజరికాలు—పేదరికాలు | ఏ ఎస్ రంగస్వామి | 2-50 |
| | మేలుప్రతి | 3-50 |
| పదవులు—పెదవులు | చిల్లర భావనారాయణ | 2-00 |
| శ్రీరంగనీతులు (నాటకం) | వడ్లమూడి సీతారామారావు | 2-00 |
| పంతులమ్మ (నాటిక) | కొడాలి గోపాలరావు | 0-75 |
| రక్త చందనం (నాటిక) | కొడాలి గోపాలరావు | 0-75 |

| విజ్ఞానంకోసం : | | రు పై |
|---|---|---|
| ఉరుములు—మెరుపులు | కె యస్ రెడ్డి | 1-00 |
| మన ఆహారం | ,, | 1-50 |
| వస్త్రాల కథ | ,, | 2-00 |
| వచ్చాయి మంచి రోజులు | అను రెంటాల | 3-00 |
| | మేలుప్రతి | 4-00 |
| నవభారత విద్యా పునర్నిర్మాణం | జకీర్ హుస్సేన్ | 2-25 |
| ఖడ్గసృష్టి | శ్రీశ్రీ | 2-50 |
| | మేలుప్రతి | 3-50 |

విజ్ఞానం, వికాసం, వినోదం, రాజకీయం, ఆర్థికం, సాంఘికం, నవల, నాటకం, కవిత్వం, వ్యంగ్యరచన, వచనం, గేయం, పురాణాలు, మహాకావ్యాలు, ఉద్గ్రంథాలు

శ్రీశ్రీ, గురజాడల వెలుగుజాడలు, ప్రభుత్వ బహుమతులందిన నటరాజు నర్తనబాల, రజని వాగ్గేయకారచరిత్ర, తిరుమల రామచంద్ర నుడి-నానుడులు, ప్రశస్తమైన బాలసాహిత్యం, యివన్నీ—యింకెన్నో తెలుగు పుస్తకాలకు

**విశాలాంధ్ర ప్రచురణాలయం,** ఏలూరు రోడ్ సెంటర్, విజయవాడ-2.

**విశాలాంధ్ర బుక్ హౌస్,** సుల్తాన్ బజార్, హైదరాబాద్.